క్లుప్తంగా

'నాయకుల కష్టాన్ని మర్చి పోను'



మంగపేట: నెల రోజుల నుంచి తన గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళల కష్టాన్ని తాను ఎప్పటికి మర్చి పోలేనని ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క అన్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గురువారం మండలానికి వచ్చిన సీతక్క కమలాపురం ఐఎన్‌టీయూసీ కార్యాలయానికి వచ్చి పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన ఓటింగ్ పరిస్థితిపై కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఇతర నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, మహిళలు సీతక్కను కలిసి గెలుపు ఖాయమని మండలంలో 05 వేల ఓట్ల మెజారిటీ వస్తుందని దీమా వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. తన విజయం సాధిస్తే మీఅందరి కృషి ఫలితమేనన్నారు. సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పటేల్, రాజకీయ సామాజిక వేత్త(న్యాయవాది)సాయిని నరేందర్, ఆపార్టీ నాయకులు చింతా పున్నారావు, పరమాత్మ, సురేష్, వేమ సురేష్, గూడబోయిన సురేష్, పెద్ది నర్సింహారావు, భగవాన్‌రెడ్డి, వల్లెపల్లి శివప్రసాద్, ఇస్సార్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి అభిషేకాలు



నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మశాస్తా అయ్యప్పస్వామి ఆలయంలో 23వ మండల పూజలు కొనసాగుతున్నాయి. గురువారం అయ్యప్పస్వామికి అభిషేకాలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గందె సంజీవరావు-సుజాత, డాక్టర్ గందె వెంకటేష్-కావ్య స్వాములకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్, మాదారపు చంద్రశేఖరం, దొడ్డ రవీందర్, శ్రీరాంతశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, శింగిరికొండ వేణుగోపాల్, శ్రీరాముల కార్తీక్, భూపతి రాజశేఖర్, భరత్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చేయూత





శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలో తెలంగాణ జాగృతి యువజన నాయకుడు, సామాజిక సేవకుడు అమ్మ అశోక్ గురువారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వృద్ధులకు చేయూతనిచ్చాడు. పోలింగ్ కేంద్రానికి చేతుల్లో ఎత్తుకెళ్లి ఓటు వేయించాడు. శాయంపేట గ్రామంలో ప్రదీప్ ఎన్నికల ముగింపు సమయానికి ఒక నిమిషం ముందు వస్తున్న వృద్ధురాలిని ఓటు వేయించడానికి చేతులపై పోలింగ్ కేంద్రానికి ఎత్తుకెళ్లి ఓటు వేయించాడు.

ఓటు వేసి వస్తుండగా ప్రమాదం



గీసుకొండ: మండలంలోని కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి ఆర్చ్‌గేట్ సమీపంలో వరంగల్-నర్సంపేట రహదారిపై గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఖానాపురం మండలం రంగంపేటకు చెందిన వి.రవీందర్, ఆయన భార్య మానస, కుమారులు హర్షవర్ధన్, చైతన్య గ్రామంలో ఓటు వేసి వస్తుండగా సాయంత్రం వరంగల్ వైపు నుంచి వస్తున్న వారి బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో మానసకు తీవ్ర గాయాలు కాగా మిగతా వారికి స్వల్ప గాయాలు కాగా వారికి చికిత్స అందిస్తున్నారు. పోలీసుల సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

చిట్యాల: జదల్‌పేటలో బందోబస్తు నిర్వహిస్తున్న సీఐ



కాళేశ్వరంలోని మజీద్‌పల్లి పాఠశాలలో ఓటు వేయడానికి క్యూలో ఓటర్లు



కొత్తపల్లిగోరి: ఓటు వేసిన స్నేహయాత్ సభ్యులు



భూపాలపల్లి అర్బన్ పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు



ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



కాళేశ్వరంలో మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకున్న అక్కాచెల్లెళ్లు



సింగరేణి రెస్క్యూ కేంద్రంలో ఓటేసి తీసుకువస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది



భూపాలపల్లి రూరల్: మాంటిస్సోరి పాఠశాల కేంద్రంలో క్యూలో ఉన్న ఓటర్లు



టేకుమట్లలో మొదటి సారి ఓటును వినియోగించుకున్న యువతులు



వీల్‌చైర్‌లో ఓటు వేయడానికి వస్తున్న వ్యక్తి..



జగ్గయ్యపేటలో ఓటు వెయ్యడానికి వెళ్తూ..

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ గురువారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటలవరకు పోలింగ్ నిర్వహించారు. ఏలాంటి అవాంఛనీయ ఘనటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డిలు గ్రామాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.

చిట్యాల: మండల వ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో 86 శాతం పోలింగ్ నమోదు అయింది. వెంచరామి, చింతకుంటరామయ్యపల్లి పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. సమాచారం అందుకున్న సీఐ వేణుచందర్, ఎస్సై రమేష్, షాఖాన్‌లు సంఘటన స్థలాలను చేరుకుని ఇరు పార్టీల నాయకులను చెల్లాచెదురు చేశారు. రామచంద్రాపురంలో ఈవీఎం మొరాయించడంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. దూత్‌పల్లి గ్రామానికి చెందిన ఎం.డీ జావిద్ ఓటు వేస్తు ఈవీఎంను ఫొటో తీసుకుని వాట్సప్ స్టేటస్ పెట్టుకున్నాడు. దీంతో పోలింగ్ ఆఫీసర్ జీ.రాజేష్ ఫిర్యాదు మేరకు జావిద్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. అలాగే మండలంలోని గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను ఆయా పార్టీల అభ్యర్థులు గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, చందుపట్ల కీర్తిరెడ్డి సందర్శించారు.

మొగుళ్లపల్లి: మండలంలోని 37 పోలింగ్ కేంద్రాలలో ప్రజలు ప్రశాంతగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో మొత్తం 29854 ఓటర్లు ఉండగా అందులో 26112 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తహసీల్దార్ సునిత తెలిపారు. మండలంలోని మొట్లపల్లి గ్రామంలోని 186 పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించింది. అలాగే ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని 185 పోలింగ్ బూత్‌లో మధ్యాహ్నం 2 గంటల పాటు ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ ఆగిపోయింది.దీం తో సాయంత్రం 4 గంటల తరువాత దాదపు 220 మంది ఓటర్లు క్యూలైన్‌లో నిలుచోని ఉన్నారు. రాత్రి 8 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. మండలంలోని ఇస్సిపేట పోలింగ్ కేంద్రాన్ని అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ పరిశీలించారు.

పలిమెల: మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ ముసింది. మావోయిస్టుల కంచుకోటలో ఈ సారి 90.82 శాతం ఓట్లు నమోదైయ్యాయి. మండలంలో మొత్తం 5,373 ఓట్లకు గాను 4,880 ఓట్లు నమోదైయ్యాయి. ఎస్సై తమాషారెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాలలో పోలీసులు, కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు నిర్వహించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో ఈసీ నిబంధనల మేరకు ఉదయం 6.30 గంటలకే ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది.

కాటారం: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాటారం మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. మండలంలోని 36 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటలకు అధికారులు పోలింగ్ ప్రారంభించారు. ఉదయం నుండే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుండి పోలింగ్ కేంద్రాలకు ఓటర్ల తాకిడి పెరిగింది. మండలంలోని సుందరాజ్‌పేట పోలింగ్ కేంద్రంలో ఓటర్ల రద్దీ పెరగడంతో కొంత మేర తోపులాట జరిగింది. పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. పలు పోలింగ్ కేంద్రాల్లో టెంట్లు, నీటి సౌకర్యం పూర్తిగా ఏర్పాటు చేయకపోవడంతో ఓటర్లు ఇబ్బందిపడ్డారు. సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ సమయం ఉండటంతో ఆ తర్వాత ఓటర్లను కేంద్రాలలోకి అనుమతించలేదు. పలు కేంద్రాల్లో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది. పోలింగ్ అనంతరం అధికారులు, సిబ్బంది పోలింగ్ ఏజేంట్ల సమక్షంలో ఈవీఎంలను సీజ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్వగ్రామం ధన్వాడలో, బీఎస్పీ అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి గారెపల్లిలో, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణిరాకేశ్ గారెపల్లి పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు, బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు, బీఎస్పీ అభ్యర్థి చల్ల నారాయణరెడ్డి పరిశీలించారు. ఓటింగ్ తీరుపై పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ రంజిత్‌రావు, ఎస్సై అభినవ్, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబు పరిశీలించారు. గురువారం ఆయన కాళేశ్వరంలోని 169, 168 పోలింగ్ స్టేషన్‌లలో ఓటింగ్ సరళిని పరిశీలించి కార్యకర్తలతో మాట్లాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, ఎంపిటిసి మమత, నాయకులు అశోక్, శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి సత్తమ్మ, సారయ్య, జానీ, సత్యనారాయణ, శకీల్ ఉన్నారు.

మహాముత్తారం: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఓట్లు వేయడానికి జనాలు బారులు తీరగా వృద్దులు సైతం ఓటు వినియోగించుకున్నారు. మహాముత్తారం మండలకేంద్రంలో పాటు ములుగుపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదూకర్ సందర్శించారు. గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

పోలీసుల పర్యవేక్షణలో..

మల్హర్: రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మండలంలో ఎన్నికలు ప్రశాంతగా మగిసిశాయి. మండల పరిధిలో 21893 ఓట్లర్లు నమోదు కాగా 18432 (84.1867) శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మండలంలోని తాడిచర్లతో పాటు పలు పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి పరిశీలించారు. కేంద్రాల సౌకర్యాలపై, శాంత్రి భద్రతలను పర్యవేక్షించారు.

టేకుమట్ల: మండలంలోని 24 గ్రామ పంచాయతీలోని 29 పోలింగ్ కేంద్రాల్లో అంకుషాపూర్ మినహా 28 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన పోలింగ్‌లో 60కి పైగా ఓట్ల శాతం నమోదు అయినట్లు తహసీల్దార్ మంజూల తెలిపారు. అంకుషాపూర్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య గొడవలు తారాస్థాయికి చేరుకోగా పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది.

రేగొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో అసెంబ్లీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పలు చోట్ల జగ్గయ్యపేట, తిరుమలగిరి, మడతపల్లి, జూబ్లీనగర్ రంగయ్యపల్లిలో ఈవీఎంలు మోరాయించటంతో ఓటర్లు అసహనానికి గురయ్యారు. మండలంలోని రంగయ్యపల్లి గ్రామంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీసుల రంగ ప్రవేశంతో సద్దుమనిగింది. రేగొండ మండలంలో సుమారుగా 62%, కొత్తపల్లిగోరి మండలంలో సుమారు 68% పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్లు నారాయణస్వామి, రవికుమార్ తెలిపారు. ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రేగొండ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

కాళేశ్వరం/మహదేవపూర్: మహదేవపూర్ మండలం కాళేశ్వరంతో పాటు అన్నారం, మద్దులపల్లి, నాగేపల్లి, చంద్రుపల్లి, పలుగుల, మజీద్‌పల్లి, మెట్‌పల్లి గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఉదయం 7గంటల నుంచి మందకోడిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం నుంచి పుంజుకుంది. సాయంత్రం 4గంటలకు సమయం ముగియడంతో అధికారులు గేట్లు మూసివేశారు. గేటు లోపల ఉన్న వారు 6గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. మహదేవపూర్ మండలంలో మొత్తం 85.28శాతం పోలింగ్ జరిగినట్లు తహసీల్దార్ లక్ష్మీరాజయ్య తెలిపారు. మొత్తం ఓటర్లు 24,589 మంది కాగా, 20,969 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆయన తెలిపారు.



జదల్‌పేటలో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధురాలు



మొగుళ్లపల్లి: ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఓటర్లు



చిట్యాలలో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధ దంపతులు



తేజస్వీని కళశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న మాజీస్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ



గొర్లవీడులో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించేందుకు వెళ్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి జెడ్పీ పాఠశాల పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సత్యనారాయణరావు



సింగరేణి రెస్క్యూ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తిరెడ్డి









మొదటి సారి ఓటు వినియోగించుకున్న యువతులు



అంకుషాపూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న సీపీఐ ఎంఎల్ ఎమ్మెల్యే అభ్యర్థి మారెపెల్లి మల్లేష్



పంగిడిపల్లిలో పోలింగ్ కేంద్రానికి వృద్ధురాలిని తీసుకొస్తున్న సిబ్బంది



మొదటి సారి ఓటు హక్కును వినియోగించుకున్న కవలలు



మొగుళ్లపల్లి: పాపను ఎత్తుకున్న తహసీల్దార్ సునీత



మొగుళ్లపల్లి: పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు



పలిమెలలో..



మహదేవపూర్: ఈవీఎంలు తీసుకెళ్తున్న పోలింగ్ సిబ్బంది



మహదేవపూర్: ఉదయం నుంచి బారులుదీరిన ఓటర్లు



మొగుళ్లపల్లి: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్



చిట్యాల: పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు